శ్రీ చంద్రమౌళీశ్వర శతకము

13270

శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాయైనమః.

శ్రీమదఖండసచ్చిదానందాతీత గురుసాంప్రదాయక

బ్రహ్మశ్రీ మాధవరాజు వేంకటేశ్వరదాస దేశికులవారి

ప్రియశిష్యుండును,

గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా పీసపాడుగ్రామ నివాసుఁడగు

బ్రహ్మశ్రీ పీసపాటి కోటీశ్వర శర్మచే

రచియింపబడిన

శ్రీ చంద్రమౌళీశ్వర శతకము.

ఈ గ్రంథము

డిటో జిల్లా తాలూకా ఉయ్యందన తాళ్ళూరుగ్రామ నివాసుఁడును

మ. రా. శ్రీ. శ్రీగిరిరాజు వేంకట్రాయుఁడు గారి

ద్వితీయ పుత్రుండగు

వేంకటేశ్వర్లుగారి స్వార్జిత ద్రవ్యంబుచే

గుంటూరు వాణీ ముద్రాక్షరశాల యందు

కే. బి. కృష్ణా రావుచే

ముద్రింపింపబడియె.

1914.

శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాయైనమః.

శ్రీమదఖండసచ్చిదానందాతీత గురుసాంప్రదాయక
బ్రహ్మశ్రీ మాధవరాజు వేంకటేశ్వరదాస దేశికులవారి
ప్రియశిష్యుండును,

గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా పీసపాడుగ్రామ నివాసుడగు
బ్రహ్మశ్రీ పీసపాటి కోటీశ్వర శర్మచే

రచియింపబడిన

శ్రీ చంద్రమౌళీశ్వర శతకము.

ఈ గ్రంథము

డిటో జిల్లా తాలూకా ఉయ్యందన తాళ్ళూరుగ్రామ నివాసుడును
మ. రా. శ్రీ. శ్రీగిరిరాజు వేంకటరాయుడు గారి
ద్వితీయ పుత్రుండగు

వేంకటేశ్వర్లుగారి స్వార్జిత ద్రవ్యంబుచే

గుంటూరు వాణీ ముద్రాక్షరశాల యందు
కే. బి. కృష్ణారావుచే
ముద్రింపింపబడియె.

1914.

శ్రీభవానీ
చంద్రమౌళీశ్వర స్వామివారు.

అచలగురుడు
మాధవరాజు వేంకటేశ్వరదాసు.

ప్రియశిష్యుడు
పీసపాటి
కోటీశ్వర శర్మ.

శిష్యశేఖరుడు
శ్రీగిరిరాజు
వేంకటేశ్వర్లు.

శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాయైనమః

అవతారిక.

శా. శ్రీకంఠా కడుభక్తిచే శతకమున్ జెల్వొందఁ నే గూర్చియున్
సాకారంబున సభ్యులెల్ల మదిలో సంమోదమున్ జెంద నా
నీకావ్యంబు భవత్పదాబ్జముల సాన్నిధ్యంబునన్ నిల్పితిన్
శ్రీకారుణ్యముజూపి ముద్రితమికన్ జేయంగదే శంకరా॥ ౧

వ. ఇటుల విన్నవించు సమయంబున.

చ. నిరతము నీదు పాదములు నిశ్చలభక్తితో గొల్చునట్టి మ
ద్గురుడగు వేంకటేశ్వరుఁడు కూర్మితో నాదగు పల్కులన్నియున్
సరగున నాలకించి గడుసభ్యుడు శ్రీగిరిరాజు వంశ భూ
సురుడగు వేంకటేశ్వరుని సుస్థిరబుద్ధితో గాంచి నిట్లనెన్॥ ౨

ఉ॥ శంకరు కంకితంబుగను శ్రావ్యముగా నొక డిచ్చు సత్కృతిన్
నింకను నీదు స్వాంతమున నేటగు ముద్రితమంద జేసినన్
పంకరుహాక్షుఁడు ఇహము బాగుగ సత్పరసౌఖ్య మిచ్చు నీ
కింకను వేయుదెల్ప నిక యేటికి మత్పదఛాత్రశేఖరా॥ 3

గీ. అనుచు నిట్టులు దెల్పగ నతఁడు సంత
సించి కడు ముఖ్యముగ నెంచి శ్రీకరముగ
యచ్చు నొత్తించి నీకృతి యతిముదమున
శ్రీహరుని పాద సన్నిధం జేర్చెను భళీ॥ ౪

ఇట్లు
పిసపాటి కోటేశ్వరశర్మ.

శ్రీరస్తు.

శ్రీ వేంకటేశ్వర సమర్థ

శ్రీ చంద్రమౌళీశ్వర శతకము.

శా॥ శ్రీకంఠా భవభర్గ భూత నిలయా శ్రీశంభు సర్వేశ్వరా
పాకారినుత విష్ణువల్లభ భవత్పాదాబ్జము ల్గొల్చుచున్
నీ కావ్యంబు మదీయవాక్సరళిగన్ నేర్పొప్పగా గూర్చెదన్
శ్రీకారుణ్యముతోడ బ్రోవుము కృతిన్ శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౧

మ॥ పరతత్త్వానుభవంబు డెందమున బల్ ప్రావీణ్యతన్ జెంది దు
ర్భరమాయాజలధిన్ దరించెడి మహోపాయంబు గల్పించి స
త్కరుణన్ బ్రోచిన వేంకటేశ్వర ప్రభు న్నాచార్యార్థినై వేడెదన్
స్థిరమౌ తాళపురీ నివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨

మ॥ ధరణిన్ దొల్లి యనేక జన్మముల నీదాసత్వమున్ జేయకన్
గురుకారుణ్యము జెందకున్న కతనన్ గోటానకోట్లౌచు నే
నిరవొందన్ దగనేడు సద్గురునిచే నీభక్తి గైకొంటిగా
స్థిరమౌ తాళపురీ నివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ 3

మ॥ స్థిరకీర్తిన్ ధర పీసపాటికుల సక్షీరాబ్ధికిన్ పండితా
భరణున్ వేంకటయప్పయార్య శశి సుబ్బామాంబ సంజాతుడన్
వరకోటీశ్వరశర్మనై నిను మదిన్ వాంఛించి కీర్తించెదన్
స్థిరమౌ తాళపురీ నివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౪

మ॥ కరమొప్పంగ శుకంబు బెంచి పలుకుల్ గర్వంబులన్ సోకినన్
సగిమైయున్నను లేకయున్న మదిమెచ్చన్ జూడదేపోషకుం

డరయంగా గృప చిత్తగింపుము మదీయాలాప లీలార్థముం
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్ర మౌళీశ్వరా॥ ౫

మ॥ పరమార్థంబగు నీదు నామజపమున్ బాగొప్ప వృత్తంబులన్
బరమార్థంబుగ గూర్పఁబూనితిని అప్పాక్లిష్టముల్ గల్గినన్
భరియింపన్దగు గర్తవీవెకద హా భక్తావనైకవ్రతా
స్థిరమా తాళపురీనివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౬

మ॥ వరఛందంబులుగాంచి సత్కవితలు న్వ్రాకుచ్చుచున్నట్టి యీ
ధరణిన్ లాక్షణికాగ్రులెల్లరకు డెందస్ఫూర్తిగా మ్రొక్కెదన్
గరుణన్ జూచియు దప్పులెన్నకను నీకావ్యంబు మన్నింపగన్
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్ర మౌళీశ్వరా॥ ౭

మ॥ ధర మూఢుల్ గని సంతసించుటకు దంధన్నల్ గడున్ గూర్చగో
చరయుక్తుల్ పొసగించిసన్ విపులతన్ సాధుల్ గనన్ మెత్తురే
పరిహాసంబు లొనర్పబూనరె హరా భక్తావనైకవ్రతా
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్ర మౌళీశ్వరా॥ ౮

మ॥ సరసుల్ మెచ్చగచూచునట్లుగను యీ సాంతంబు నీపొత్తము
న్నరయన్నమృతశబ్దముల్ గణయతుల్ ల్యాప్రాసలుంయుక్తులున్
సరిగన్ నిల్పి మదీయవాక్సరణిగన్ జాయంగ నూహింపుమీ
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౯

మ॥ నిరతంబున్ తపహోమశౌచములు బల్ నిష్ఠా గరిష్ఠాప్తిగన్
కరమొప్పన్నుపవాసశీలముఖముల్ కామ్యార్థులై సల్పినన్
వరదా నిన్నుభజించకన్ గలుగునే వాంఛార్థసంసిద్ధులీ
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్ర మౌళీశ్వరా॥ ౧౦

మ॥ పరమానంద రసంబు జెందెడి మహోపాయంబు లేకన్గడున్
పరికింపన్ కులగర్వమే నిల మహా పాపంబుగా నెంచియున్
కరమొప్పన్ గురుబోధజెందియును జాగ్రన్మోక్షముంగాంచితిన్
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥

మ॥ పరులన్ రాజోరసిక భీకరుడవై బారాదగన్ నివ్వవే
వరదా యంచనినాజ్ఞ నివ్వగనుత ద్వాంఛార్థమీడేర్చి తా
పరగన్ బాణునిభక్తి భాగ్యమహిమా భక్తావనైకాంవ్రతా
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౧౨

మ॥ సరసంబొప్ప తరంగిణీ జలమునన్ స్నానంబుగావించినన్
గరిమన భూతియు కంఠమాలంగొడలం గాంతొప్పుచై దాల్చినన్
పరమంగాంతురె నింతమాత్రమున సద్భక్త్యాత్మనిన్ గొల్వకన్
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౧౩

మ॥ కరకంఠాపలుమాటలేల నిను తాత్పర్యార్థమీడేరగన్
కరమొప్పన్ గురుసేవసల్పి నరులంగన్గొన్న సంప్రీతి నీ
సరిగాజూచియు చేతు వందనములన్ సద్భక్తి యుక్తంబుగన్
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౧౪

మ॥ అరివర్గంబులనెల్ల వీడి స్థిరచిత్తాసక్తులై యుండి భీ
కరమా దుర్వ్యసనాదులం గెలచి త్వత్కారుణ్యసంధానులై
సరిగన్ సేవలుసల్పుకున్న పరమున్ సాధింప శక్యంబె యీ
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౧౫

మ॥ కరమొప్పంగ కిరాతుడంచును స్మృతిన్ కార్పణ్యమింబూని దు
ర్భరమొప్పన్ నినుమొత్త పార్థుడును తద్బాహాబలోత్సాహివై
పరగన్ పాశుపతాస్త్రమిచ్చినవె హారా భక్తావనైకవ్రతా
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౧౬

మ॥ సురలెల్లన్ వినుతించిచినన్ బాగడగన్ శోభిల్లి తేరెక్కి బల్
భరితోగ్రంబున బాణముల్ కంకములన్ బాగొప్పగాబూనియున్
ధరనక్కంచరిపట్టణత్రితయమున్ దగ్ధంబుగావింప వే
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౧౭

మ॥ కరుణన్ బీదలజూచి గర్వయు నిడంగా లేని లుబ్ధుల్ ధరన్
సరిగన్ నిన్ను నుతింపియున్ విపుల చిత్తోత్సాహ్యాంబుధింగాంతురే

గరిమన్ గాలునిచేతజిక్కియు గడున్ గష్టంబులన్ జెందకన్
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౧౮

మ॥ పరికింపంగ త్రిమూర్తులందు కరుణా భాగ్యుండవంచున్ స్మృతిం
సరిగన్ నమ్మితి చూడమూడనది సంశ్లాఘ్యంబుగాకుండె నీ
విరసత్వంబిక నెక్కడేని గలదే విశ్వంబునంజూడగన్
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్ర మౌళీశ్వరా॥ ౧౯

మ॥ స్థిరచిత్తంబున నీదు పాదములు సంసేవించి భావింపుచున్
పరమానందముతోడ సత్యముగనే భాగోప్ప ధ్యానింపుచున్
పరమాత్మా నిను నమ్మియుంటిని హరా భాగోప్ప రక్షించుమీ
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౦

మ॥ పరమేశా భవభర్గభూతనిలయా భారాభవానీపతీ
సురజాలంబు బరాకుదెల్పి బొగడన్ శోభాయమానంబుగన్
కరుణాభాగ్యము లిచ్చిబ్రోవవె మునున్ కారుణ్య సాధాయివై
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౧

మ॥ కరిచర్మాంబర కాలకంధర హరా గౌరీ మనోనాయకా
గరిమ న్నీస్తవమొక్క గ్రంథముగ నే గల్పింప నూహించితిన్
స్థిరకీర్తిన్ క్షితినిన్ వెలుంగునటులన్ జేయంగదే శంకరా
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౨

మ॥ పరగన్నంబుధి దేవదానవులు మున్ భాగోప్ప ద్రచ్చంగ శ్రీ
హరిబుట్టించిన క్ష్వేళముంగని మహాయానందమున్ జెందియున్
గరిమన్ కంఠమునందు నిల్పవె హరా కాత్యాయనీపల్కులన్
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౩

మ॥ పరగన్ సర్వచరాచరంబులును నీవై యుండగన్ ధాత్రిలో
దరిలేనట్టి యనేకసంకటములన్ దార్చిల్లి భావంబు దుష్కర
భేదాకృతి జెందుచుండిరిది మూర్ఖత్వంబుగాదే జనుల్
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౪

మ॥ కరుణాసాగర పంచవక్త్రవిలసత్కంజాప్త వహ్న్యిందులన్
వరనేత్రా భవభృన్నివాస యనుచుం బ్రార్థించి ముఖ్యామరుల్
పరిపూర్ణంబగు సిద్ధిఁ బొందరె మునున్ బ్రాహ్మీమనోనాయకా
స్థిరమౌ తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౫

మ॥ పరమార్థంబిది సత్యమంచని మహాప్రఖ్యాతయౌ గౌరికిన్
స్థిరచిత్తంబున ధ్యాసఁ జేయుమనుచున్ శ్రీరామనామావళిన్
స్థిరమౌబోధను బొందఁ జేయవె హరా దేవాదిదేవేశ్వరా
స్థిరమౌ తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౬

మ॥ అరయన్ దొల్లి మహాభివర్ణితగుణుండౌ మార్కండేయుడన్మౌనిసు
స్థిరనిష్ఠాతిగరిష్ఠుఁడై యభినుతుల్ సేయంగ జిత్తంబునన్
పరమానందముఁ బొందియు న్మునిదురుగ్యాదరల్ దగన్ ద్రోయవే
స్థిరమౌ తాళపురీనివాస వరదా శ్రీచంద్ర మౌళీశ్వరా॥ ౨౭

మ॥ వరదా సిరిగ్రక్కింద జేయుటకునై వాంఛాధ్యుఁడై సన్నిధియౌ
సురవైరిన్ మహినెత్త గొంతతడ ప్రోద్బోధించి సువ్యక్తుఁడై
పరమాత్మానముగావవే యనిన తద్భారంబు న్సైరింపవే
స్థిరమౌ తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౮

మ॥ నిరతంబీ ధర క్రూరుడైన ధనికున్ నిత్యంబు వేడన్ వృథా
చరితం బెంతయుఁగాక భక్తినిరునే జర్పింపఁగన్ మోక్షమౌ
పరమాత్మా శిలలన్ సుపూజ లిడినన్ భాగ్యప్రచేకూరునే
స్థిరమౌ తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౯

మ॥ సరసోక్తిన్ గొనియాడకన్ గిరిసుతన్ సంతాపమొందించి స
ద్భరితానందము దూలఁజేయుసరళిన్ భాగ్యప్రవీక్షించియున్
ధరలో దక్షుఁడొనర్చు యాగమును ముద్దగ్ధంబుగావింపవే
స్థిరమౌతాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ 3o

మ॥ పరమేశా భవదీయ సత్కరుణచే వాటిల్లు దుష్టాత్ముడున్
సరిగన్ పుణ్యపథంబు జేరునని శాస్త్రంబుల్దగన్ బల్కు సు

స్థిరమొప్పన్నిను గొల్చుచున్న సుజనుల్ దీపింపరే సద్గతిన్
స్థిరమాతాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ 3౧

మ సరిగన్ సర్వచరాచరంబులును సంచారంబుగావింపుచున్
పరగన్ క్రీడలొనర్చు నిన్నెచట సంభావించి పూజించి యే
కరణిన్ జూడగవచ్చు లక్ష్యమెచటన్ గన్గొంచి నిల్పన్ వలెన్
స్థిరమాతాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ 3౨

మ. గరిమన్మారుతిస్తోత్రమొక్కటితముఁ గందంబులం గూర్చియుఁ
త్వరగాముద్రితమొందఁజేయుటకునై త్వత్పాదముల్ నమ్మితిఁ
కరుణాసాగరుడన్న మాటమృషగా గాకుండవీక్షించు మీ
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ 33

మ॥ అరయంగాసురలెల్లగాసివడ బాహాశక్తిచే నొంచి దు
ర్భరగర్వంబునమించుతారకునడఁ భంజించుసామర్థ్యముఁ
కరమొప్పఁగలిగున్న షణ్ముఖునిముఁ గన్నప్ప వీవేహరా
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ 3౪

మ॥ హరిశక్రాదిమునీంద్రులున్సురలు మర్త్యుల్యాశ్వ నీదేవతల్
కరమొప్పఁ ఘనభక్తిచేత వినుతల్ గావింప యోగిచ్చటన్
వరదానీధరగుత్తిశైలబిల సంవాసంబుచేకొంటివో
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ 3౫

మ॥ పరగఁ దాతలు బ్రహ్మవేత్తలు నినుప్రార్థించువారెందరో
గరిమఁ ద్వారముగాచియుండి వినుతుల్ గావించు వారెందరో
కరుణాసాగరమోక్షమిత్తువనుచుఁ గాంక్షార్థులై నిత్యముఁ
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ 3౬

మ॥ పరగఁ గోవుల ఘోటకావ్రజములఁ భర్మంబునుం వెండియుఁ
పరమార్థంబుగఁపూజసల్పి ధరణీ భాస్వత్సుపర్వాళికిఁ
వరదానంబులొసంగినంతఫలముఁ వాటిల్లునీభక్తిచే
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ 3౭

మ॥ స్థిరకైవల్యరమావిశేషము భవత్సేవాప్రభావంబులే
కరయన్ యెవ్విధినైన జెందదరమే ఖండేందుచూడామణీ
కరమొప్పన్ ఘనభక్తిచేతవినుతుల్ గాంధర్వులై జేయకన్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ 3౮

మ॥ పరగన్ గొల్వరుగాని మూఢకుమతుల్ పాపుల్ త్వదారాధనం
బిరవొందన్ స్థిరభక్తిబూని సలుపన్ నిష్టార్థముల్ జెందరే
బరమాత్మా దరమేభవద్గుణనుతిన్ బ్రఖ్యాతినిన్ దెల్పగన్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా 3౯

మ॥ అరయంగానొకసై నభంబుగతి నిత్యానందసంధానమై
పరగన్ పాపలమధ్య నెన్నలగతిన్ భావిల్లు నీరూపమున్
దగమాయింతనిజెప్పిచూపుటకు యాదర్శీకరస్వామికిన్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా ౪౦

మ॥ వరబాతావకమంత్రరాజముదపో వ్యాజంబునంబాడుచున్
కరమొప్పన్ నిజదారపుత్రహితులం గష్టించి పోషించుచున్
పరగన్వేళ్ళను బోగడంచినభవద్భానైక్య సంధానుడౌ
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౪౧

మ॥ సరసంబొప్పనినున్ భజింపగదుదిన్ స్థైర్యంబులేవమ్యో మ
ష్కరమైచిత్తమనేకరీతులను జర్చల్ సేయు యోగీంద్రులున్
పరగన్ యెవ్విధి స్వస్థబుద్ధులగుచున్ బ్రార్థించిరో నీధరన్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౪౨

మ॥ సరసంబొప్పసకామమోహమున శ్రీ సంపర్కమున్ జెందియున్
గరిమన్ బుత్రసువాంఛగల్గియును మున్ ఖట్వాంగుడంత్యంబునన్
హరినామంబున బుత్రుజీరిజేనడే నావిష్ణులోకంబుకున్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౪3

మ॥ హరశంభోశశిఖండమండితభవా హా శంకరా పన్నగా
భరణాయంబరకేశక్లేశహరణా భర్గాశివాశర్వ సు

స్థిరమానీదగు సోమరూపమిప్పుడున్ శ్రీకంఠజూపించుమో
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౪

మ॥ స్థిరమాచూపుమనంబు రూపులోకకై శ్రీకంఠనిన్ జూచినన్
పరగన్ చిజ్జలసూన్యమైన బయలై బాహాటతేజంబునై
పరిపూర్ణంబగు నీదురూపమెటులన్ భావింపగాగమ్యమో
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౫

మ॥ సరసత్వంబఖిలాత్మరూపము జగత్సంహారకర్తవ్యమున్
సరసీజాప్తుని తేజమున్విహితమున్ స్వచ్ఛప్రమోదాస్తియున్
సరసత్వంబులెనీకు మంగళకరాశర్వానుపర్వేశ్వరా
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౬

మ॥ కరుణాభాగ్యమునించుకంత గలుగంగా మేరుశైలేంద్రమున్
పరగన్ గోటను పూలబంతిసరళిన్ బాగొప్పగామీట వ
చ్చురగేంద్రాదులబట్టవచ్చు నవనిన్ చోద్యంబెసర్వేశ్వరా
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౭

మ॥ అరయన్ పక్షులుభూజముల్ గని మహాయానందమున్ జెంది స
త్వరగా జేరెడి మాడ్కిపుష్పములు నుత్సాహంబురంజిల్లగన్
సరిగాగోసినయట్లు త్వత్కృపనునన్ చాలాకుగన్ బ్రోవుమీ
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౮

మ॥ హరికృష్ణాచ్యుతయంచు వేదగధర న్నావిష్ణురక్షింపడా
సరసత్వంబుననిన్ను రక్షకునసుస్కారంబుగావింప నా
మొరయాలింపవదేల సత్కరములన్ మ్రొక్కంగఖండెంతువా
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౯

మ॥ అరయన్ బూర్వము పేలపిండి విపులత్వాశక్తి చేసమ్మియున్
సరిగన్ విత్తముగోరిమూర్ఖుడు భువిన్ జర్చింపగోల్పోడె శం
కరనీ ప్రాపును గోరుటంతియెగదా ఖండేందుచూడామణీ
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౯౦

మ॥ పరముంగోరిశిబిన్నృపుండుదపమున్ భక్తిన్ దగన్ సల్పుచున్
బరికింపంగకపోతమున్న పటజ్యోపన్ జూచి చేజర్లలో
సిరస్వీయామిషమిచ్చి తద్విజమునే శ్రేయాంసిగన్ బ్రోవడే
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౫౧

మ॥ స్థిరమాధుర్యరసంబుతుల్యముధరన్ శ్రీకంఠనీనామమున్
స్థిరభక్తిన్ మనమందుబూనినుతవన్ శీఘ్రంబునిష్టార్థముల్
సరిగాజేకురునంచుసాధులన నాస్వాంతంబు నన్నమ్మితిన్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౫౨

మ॥ సరసంబౌమధురోక్తులల్లి విపులన్ జెప్పంగ లేనంచు హా
సరసీజాక్షునుపేక్ష జేసియును నాసంకల్పమీడేర్చ కా
ధరలో భక్తుల బ్రోవడంచు గృతులన్ దట్టెట్టినే గూర్చెదన్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౫౩

మ॥ పరదైవంబని బాడితింతవగకున్ భక్త్యాప్తినీనామమున్
కరుణాసాగరుడన్న వేదశ్రుతులం గన్గొన్న దుర్భ్రాంతిచే
ధరలో నన్నెనుబోతుబట్టి శరధిన్ దాటంగ శక్యంబె యీ
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౫౪

మ॥ గరిమన్ ద్రవ్యముగల్గ నీనులగతిన్ గాన్పింతురే నీమహో
చ్ఛరణంబున్నిడుచోటు రూప్యనగ నీకై సోకభర్మంబునో
కరమాశ్చర్యమునీదుచేలమరయన్ ఖంగారుచర్మంబయో
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౫౫

మ॥ సరియాగాయలు బుష్పలిచ్చుధరభూజంబుల్ నదీసంఘమున్
సరిగాదాల్పుతరంగిణీతతికి మోక్షమ్మబ్బుటల్ గంటిమే
దరమాభక్తికిగాక గానుకలకున్ దైవాళిగాన్పించునే
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౫౬

మ॥ వరదుగ్ధంబునుగాయలున్ వనములన్ వాంఛించుచో నబ్బు సు
స్థిరసౌఖ్యంబులభించు క్షుత్తులణగున్ శీఘ్రంబుభూపాలురన్

గరిమన్ జేరియువేడ నేటికిహరా కాంతార్థులై సాధువుల్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౫౭

మ॥ ధరవిత్తంబునుగూర్చిభూరమణ సంతానైకసౌఖ్యంబులన్
పరగన్ జెందినజెందవచ్చు యధముల్ పాపుల్ త్వదారాధనం
బిరవొందన్ దగసల్పజెల్లునెహరా నీచుల్ యొకింతేనియున్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౫౮

మ॥ స్థిరసౌఖ్యంబునునిత్తు వీవనుచు నేదీనావనా వేడగన్
కరుణన్ జూడవుబ్రోవనోమిగులనన్ గాపాడగా లేమినో
హరిచేబూజలుగొన్న స్వామివనుచున్ నార్తిన్ దగన్ వేడుటల్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౫౯

మ॥ అరయన్ బూరుగగాంచి కీరముమహా యానందమున్ జెంది సు
స్థిరసౌఖ్యంబునుజెంద గోరితుదకున్ దీనాననంబాగతిన్
సరసత్వంబుననిన్ను గొల్చుకతన్ సాయుజ్యమింతేకదా
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౬౦

మ॥ త్వరగాభక్తుల బ్రోతువంచునిను హాత్సాహంబుతో గొల్వ నీ
కరుణాభాగ్యమొమత్పురాకృతమొ సత్కంజాతుడుర్భితు మా
కరణిన్ వాటిలెయోగిరంబు కహహా కారుణ్యపాథోనిధీ
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౬౧

మ॥ సరసుల్ మెచ్చెదరంచు నీదుమహిమల్ స్తోత్రంబుచే కావ్యమున్
సరిగన్ జేయుగబూని శబ్దసరళిన్ సాగింపనీవేయనన్
కరుణన్ జూడవువిష్ణువల్లభననున్ గాపాడనింకెవ్వరో
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౬౨

మ॥ సరులీధాత్రినయెన్ని పాట్లుబడిన న్నారాయణాతీతమా
పరతత్వంబును దెల్యబోదురెహరా బాగొప్పనిన్ గొల్వకన్
తరమా శ్రీగురుబోధజెందకను యాదర్శకరస్వామికిన్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౬౩

మ॥ వరయంగుష్టద్వయంబు కర్ణములలో ప్రావీణ్యతన్ నిల్పిత
త్పరమౌమధ్య మనామికాదులచె పాపల్ మూసి భ్రూమధ్యమున్
పరగన్ జూచియు మోక్షమబ్బెననుచున్ భావంబునన్నెత్తురో
స్థిరమౌ తాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౬౪

మ॥ అరయన్ జూచెడిదృశ్యమంతయును నశ్యంబన్న శృత్యర్థమున్
సరిగా దెల్యయగలేక బల్కుచుహరా సద్రూపచిద్రూపముల్
ధరచైతన్యముతోడ నేగునని సత్సాధుల్ దగన్ బల్కరో
స్థిరమౌ తాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౬౫

మ॥ గురురాజేంద్రుని శేవసల్పి పరముంగొన్నట్టి భక్తాళినిన్
పరిహాసంబులు శేయువారి కఘమున్భావింపగా జేయకో
పరమాత్మాదొలిజన్మకర్మమటులన్ బ్రార్థించునేవారలన్
స్థిరమౌ తాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౬౬

మ॥ పరగన్ మర్త్యులు శేయుకర్మచయముల్ భావింపగా వృద్ధియై
గరిమన్ భానుని సూను జేరియుదురు గ్బాధల్ దగన్ జెందియున్
మరలన్ బుట్టుచు జచ్చుచుందురుగదా మందాత్ములౌవారలీ
స్థిరమౌ తాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౬౭

మ॥ ధరలో మూర్ఖున కెన్నొ సూక్తులను బోధన్ జేయగా జెల్లునే
వరభీష్మాదులు జెప్పుమాటలినకన్ వర్థిల్లెనే మున్ను స
త్కరమొప్పంగ సుయోధనుండు జెడడే కాంతున్మదిన్ బూనియున్
స్థిరమౌ తాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౬౮

మ॥ వరదామున్నిల జేయు కర్మఫలముల్ వ్యర్థంబులై బోవునే
కరమొప్పన్విధికాలమందునలుడుం గష్టంబులన్ జెందియున్
వరయర్ధాంగినిబాసి దుఃఖమునమున్ వాపోవడే కానలన్
స్థిరమౌ తాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౬౯

మ॥ కరుణాసాగరుడైన దేశికుని సత్కాంతార్థినై గొల్వగన్
మెరుకౌఘంబును బాపియున్ త్రివిధముల్ నిష్టాప్తిగన్నిచ్చి స

చ్చరితుల్ జెందెడిపూర్ణమున్ దెలిపినాజన్మానలంబార్పెగా
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౦

మ॥ ధరణిన్ క్రోధముగూడదెవ్వరికి గాథల్కాలయంబౌటచే
త్వరలోనన్ గడద్రోయగాదగును సద్దాక్షిణ్యుడౌ శౌరిచే
వరక్రోధంబున దంతవక్త్రుకుమునుర్ వైరంబునంగూలడే
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౧

మ॥ వరదా ఈకలకాలకష్టములనేవార్థిందగన్ ముంచియున్
సరిగా లేపుటకన్న త్వత్కళను నాచైతన్యమున్ జేర్చినన్
ధరణిన్ దుష్కృతమైనబాధలణగున్ దాక్షిణ్యభావేశ్వరా
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౨

మ॥ హరయో దేవహరోం హరాయనినిను న్నార్తిన్ దగన్వేడగన్
పరగన్ బాణుని ప్రార్థనన్వినిమహా భక్తాఢ్యుడౌ కృష్ణునిన్
కరమొప్పన్నపుడాశ్రయించి యతనింగాపాడి రక్షింపవే
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౩

మ॥ అరయన్ కాయము మృత్తుపాలగుటకే యాప్రాయముంగేలికే
సరసంబౌయుపరంజిగల్గిన ధరన్ జర్చింపదాయాదికే
పరమున్నిచ్చెడినీకుదాస్యముహరా భావింపగన్ దేహికో
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౪

మ॥ నిరతంబున్ నినుగొల్చువారలకు యానీరేజమిత్రాత్మునిన్
పరబాధల్ దగజెందునే గజముపై బాగొప్పగానెక్కినన్
ధరశ్వానంబుల బాధలెట్లుగలుగున్ దాక్షిణ్యభావేశ్వరా
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౫

మ॥ దురమున్ ద్యూతము సాక్షివాదముగడుం దుష్టాత్ములన్ గూడియున్
పరులన్ ద్రోహ మొనర్చు నన్నెటుల సత్రాపీణ్యునిన్ జేతువో
కరుణాసాగరవిష్ణువల్లభ భవత్కారుణ్యమున్ జూపియున్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౬

మ॥ కరమొప్పన్ శతవర్షమాయువనుచుం గాంక్షార్థులై పామరుల్
పరమానందముజెంద మృత్యువెపుడో భంగంబుగావించు నీ
ధరలోనన్ మితమైనబాలులగొనున్ తథ్యంబు సర్వేశ్వరా
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౭

మ॥ స్థిరకైవల్యపథంబుదెల్పి యఘమున్ శీఘ్రంబుగాబాపుభూ
సురుడౌమాధవరాజవంశమణియుం సువ్యక్తుడౌ వేంకటే
శ్వరదాసార్యునిబ్రోచుచుల్ల సరళిన్ వాకృచ్ఛెదన్ భక్తిచే
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౮

మ॥ ధరసప్తాహసహస్రమాదిక్రతువుల్ ధైర్యాబ్ధియై బూనియున్
చరణాబ్జంబులు దిక్కటంచుయనసీ చాలాకుజూపించి సు
స్థిరకీర్తిన్ దగజెందునట్లు క్రతువుల్ దీర్పంగ లేదే హరా
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౨౯

మ॥ వరగౌరిన్నినుపూజసల్పుటకునై వాంఛార్థియైయుండినిన్
త్వరపెట్టన్ గనితామ్రవిగ్రహులుగా తాళ్ళూరుకేతెంచి సు
స్థిరకైలాసపురంబువీడితిరిగా శ్రీకంఠభక్తాళికై
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౩౦

మ॥ గిరినిన్ దాల్చుహరిన్ భజించియుమహాకీర్తిన్ సుసౌఖ్యంబులన్
పరగన్ జెందెడి చిత్రకేతుడునిన్నున్ ప్రఖ్యాతగా గౌరినిన్
పరిహాసంబులొనర్చినంగసియు శాపంబివ్వదే దేవి యీ
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౩౧

మ॥ స్థిరచిత్తంబగుదేవి శాపవశతన్ జెల్వొందిదైత్యాళినిన్
పరగన్ బుట్టియు వృత్రనామసుతుడుం బాగొప్పగన్ జెందడే
హరమీ నిగ్రహానుగ్రహత్వమును నెన్నన్ సాధ్యమే యీధరన్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౩౨

మ॥ హరుడేసద్గురునాథుడా గురుడు బ్రహ్మంబౌచుభాసిల్లు శ్రీ
హరికంటెన్నధికంబునెద్దియును లేదంచున్ ప్రబోధింపగన్

పరతత్వంబునుగాంచి యాశబళులున్ బ్రార్థింపరే నారదున్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౩

మ॥ పరుసంబున్నినుమంచుమూర్ఖుడు భువిన్ బల్మారువీక్షించుయా
కరణిన్ దక్షుడునారదున్‌గని మహాకాళిన్వచిత్తంబునన్
నిరవొందన్నిళవెందులేక క్షితినిన్‌హీనుండవై పొమ్మనెన్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౪

మ॥ శరణే ప్రొద్దుభవత్పదాబ్జములకున్ జెల్వొందగా జేతునో
హరిసత్సాధులవాక్య మెల్లరకుసొంపైయుండునే ధాత్రిలో
సరిగన్ పానమొనర్చియున్ ఘృతముమెచ్చంజూచునే శ్వానముల్
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౫

మ॥ వరదాతొల్లివృకాసురుండు దపమున్ వ్రాకుచ్చినిన్వేడను
స్థిరుడీతండనిగోర్కెదీర్పగనిదుచ్చేష్టన్ మదిన్ బూనగన్
హరిరూపంబునుదాల్చి యాదనుజసంహారంబు గావింపవే
స్థిరమాతాళపురీ నివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౬

మ॥ ధర వజ్రంబున వజ్రమే హతముజెందన్ జూచుచున్నట్లుగా
కరణిన్ మూర్ఖుడొనర్చుదుర్నడతనిన్ కాసింతయున్ జెందునే
యరయన్ పాపిని పాపమే హతముజేయన్ జూడమే ధాత్రి నీ
స్థిరమాతాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౭

మ॥ పరగన్ కర్మఫలంబుచేత నిలలోబల్మారు జన్మాదులున్
సరిగా దాల్చెడి కారణంబనుచుమున్ సాటించిరా సాధువుల్
వరదా జన్మములేక కర్మమెటులన్ వాటిల్లెనో పూర్వమున్
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౮

మ॥ స్థిరమై నిర్భయమై సనాతనముమై జెల్వొందుచున్నట్టి నీ
పరిపూర్ణంబున భ్రాంతిగల్గె ననుచుంబాగొప్ప శృత్యర్థముల్
సరిగాబల్కెను యిక్షుబీజము క్షితిన్ స్వాదృశ్యమైయుండునే
స్థిరమా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౮౯

మ॥ పరతత్త్వంబగు నిర్వికార మెపుడే బాధన్ దగన్ జెందకన్
హరినిన్ జూచిన సామజంబుకరణిన్ నాద్యంతశూన్యంబునై
స్థిరమైయుండునటంచు గృష్ణుడు మునుం దీనావనాబల్కె నో
స్థిరమహాతాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౯౦

మ॥ అరయన్ శ్రేయము బుగ్గనంటి తనువం దాసక్తుడై మర్త్యుడీ
ధరలో దుష్కృతమందుజిక్కి గుణసత్త్వైర్యాదిమెగ్గొల్వకన్
పరిశీలింపగ యంత్యకాలమున తత్పాపంబులన్ జెందునో
స్థిరమహాతాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా। ౯౧

మ॥ వరదా యెన్ని విధంబులన్నిను మహావ్యాక్రోశతన్ వేడినన్
కరుణాభాగ్యముజూపవేల నహహా కారుణ్యపాథోనిధీ
శరణన్నన్ బగవానితమ్మునికి రాజ్యంబివ్వడే శౌరియీ
స్థిరమహాతాళపురీనివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౯౨

మ॥ గురునామంబు బఠించుచున్ మనము సద్గోష్ఠిన్ దగన్ నిల్పుచున్
ధరలోనన్ పనులన్ని జేయుచు హరిన్ దానొప్పుచుం బాడుచున్
పరతత్త్వంబును జెందియున్న బుధు లేపాపంబులన్ జెందరో
స్థిరమహాతాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౯౩

మ॥ నరులే కర్మ మొనర్చినన్నదియు బ్రహ్మార్పితైన ప్రజ్ఞానమే
వరకస్తూరిశ్వము నొందియున్న యటులన్ వాటిల్లునో దుష్కృతం
బరయన్ త్వత్కృప నెట్టిగొన్న ధరిపన్ కర్త్రీమనుష్యులకే
స్థిరమహాతాళపురీనివాస వరదా శ్రీ చంద్రమౌళీశ్వరా॥ ౯౪

మ॥ అరయన్ మూడుగుణంబులెన్నగ త్రిమూర్త్యాత్మకైక్యంబైయుండసీ
ధరమర్త్యుల్ భ్రమజెంది మూర్తులదగన్ ధ్యానించుచుం గర్మమై
నరులన్ బుట్టగ జావజేయు ననుమిన్నార్యుల్లగన్ బల్కరో
స్థిరమహా తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౯౫

మ॥ వరబ్రహ్మంబున భ్రాంతి బుట్టెనన సర్వాజూడకే పాముకుల్
బరికింపన్ శిఖిసంటుసే ఝీతిచదల్ భస్మంబునై బోవకన్

బరుసంబున్న పరంజిసోకనినుమై బాగొప్ప గాన్పించునే
స్థిరమౌ తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౯౬

మ॥ వరపుణ్యంబును పాపసంచయమును వ్యాంఛింపకన్ సాధువుల్
కరమొప్పన్ కరణత్రయంబులను యేకర్మంబులన్ జేసినన్
పరగన్ కర్మఫలంబు మాధవునకున్ బాగొప్ప నర్పింతురో
స్థిరమౌ తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౯౭

మ॥ నిరతంబు స్వరసార్థచింతన మదిన్నిక్కంబుగానిల్పి సు
స్థిరమౌ ద్వాదశిమంత్ర మొల్లపుడు నే దీనావనాబల్కెదన్
ధరలో జన్మ స్మృతి ద్వయంబని బాధన్ బాపి గావంగదే
స్థిరమౌ తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౯౮

మ॥ బరిశీలింపగ ధాత్రి నిన్నుయని చెప్పన్ శక్యముంగాని దు
ష్కరజన్మంబుల నెత్తి నిన్ను గనకన్ గంజాతుయీనాటికిన్
వరపాదంబులుగాంచియున్ గరుణ నామై నిల్పగా గోరితిన్
స్థిరమౌ తాళపురీనివాసవరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౯౯

మ॥ సరిగా పద్యశతంబు సంఖ్యగను నేసంపూర్ణమున్ జేసి నీ
చరణాబ్జంబులచెంత జేర్చితిని నన్ జేపట్టి రక్షించియున్
త్వరగా ముద్రితమందజేయును మదాంధార్థమీ దేశ్చుమీ
స్థిరమౌ తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౧౦౦

మ॥ వసుధన్ సీకృతిధాత్రినెవ్వరును బఠింపన్ జూచెదిన్ వారలున్
వరసౌఖ్యంబులుబొంది త్వత్కృపనుచే నారెల్ల కైలాసమున్
పరగన్ గాంచుట సందియంబు గలదే భక్తావనైకాగ్రతా
స్థిరమౌ తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౧౦౧

మ॥ పరికింపన్ దొలి శాలివాహనశకాబ్దంబుల్ సహస్రంబు యా
సరసన్ యష్టశతంబు ముప్పదిపయిన్ సంఖ్యాళియున్ రెండునౌ
(౧౮౩౨) వర సాధారణ వత్సరంబున గృతి న్వాక్కృచ్చితిన్ భక్తిచే
స్థిరమౌ తాళపురీనివాస వరదా శ్రీచంద్రమౌళీశ్వరా॥ ౧౦౨

ఏతత్సర్వంబును శ్రీమద్భవానీచంద్ర మౌళీశ్వరార్పణమస్తు.